మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 102
పేజీలు : 4

ఆదివారం 02.11.2025


GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## మద్యం టెండర్ లో పాల్గొన్న ఉపాధ్యాయురాలు సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో ప్రవీణ్ కుమార్

**టి మీడియా, నవంబరు 1,మహబూబ్ నగర్:** మద్యం టెండర్ల లో పాల్గొన్న ఉపాధ్యాయులు విషయం ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా చర్చిని అంశమైన విషయం విధితమే. ఈ క్రమంలో మహబూబ్ నగర్ జిల్లా, జిహెచ్ఎస్ రాంనగర్, పిఇటి బి పుష్ప మద్యం షాపులకు సంబంధించి టెండర్ లో పాల్గొన్నారు. అనూహ్యంగా ఉపాధ్యాయురాలు బి పుష్పకు షాపు లక్కి డిప్ లో ఖరారు అయిన విషయం తెలిసిందే. సీసీఏ రూల్స్ 1991లోని సబ్-రూల్ 8(1)(%ఖ%) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ నిబంధనలను పాటించలేదని ఉపాధ్యాయురాలు బి పుష్ప, క్రమశిక్షణా చర్యలు ముగిసే వరకు ఆమె సస్పెన్షన్‌లో కొనసాగుతారని ఉత్తర్వులు పేర్కొన్నారు. ఈ విషయంపై ఈ షాప్ కు సంబంధించి మరోసారి లక్కీ డిప్ తీసే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.







# ఆధ్యాత్మిక కేంద్రంలో...

# విషాదం

4లో..



## కాశీబుగ్గలో తొక్కిసలాట

## 9 మంది మృతి, ముగ్గురి పరిస్థితి విషమం

## తొక్కిసలాట పై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల

**టీ మీడియా ,నవంబర్ 1 , కాశీ బుగ్గ :** ఏపీలోని శ్రీకాకుళం జిల్లా కాశీ బుగ్గ ఘటనలో 9 మంది భక్తులు మృతి చెందిన ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్?, కేంద్ర హోంమంత్రి అమిత్? షా దిగ్భ్రాంతి తెలిపారు. ఈ ఘటన జరగడం విచారకరమని ఎక్స్ వేదికగా స్పందించారు.

**మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా**

ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి గురించే తన ఆలోచన అంతా అనీ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ తొక్కిసలాట ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున,



గాయపడిన వారికి రూ.50,000 చొప్పున ఎక్స్?గ్రేషియా అందజేస్తామని పీఎంవో ఆఫీసు ప్రకటించింది.

**ఈ ఘటనపై ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విచారం**

ఈ తొక్కిసలాట ఘటనపై ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్? విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తొక్కిసలాట ఘటనలో ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని ఆవేదన చెందారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.


**గాయపడిన భక్తులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను**

ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. మరణించిన భక్తుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. గాయపడిన భక్తులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## తొక్కిసలాటకు కారణం వాళ్లే..

# వదిలిపెట్టం..

- సీఎం చంద్రబాబు కీలక కామెంట్స్..



**టీ మీడియా ,నవంబర్ 1 ,అమరావతి బ్యూరో :** కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరమని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఆలయాన్ని ఒక ప్రైవేటు వ్యక్తి నిర్మించారని, కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు వచ్చినా, నిర్వాహకులు కనీసం పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చి ఉంటే భద్రత ఏర్పాటు చేసేవాళ్లమని తెలిపారు.ఆలయంలో ఇంత పెద్ద కార్యక్రమం జరుగుతున్నా, నిర్వాహకులు కనీసం పోలీసులకు, అధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని సీఎం చంద్రబాబు తెలిపారు. సమాచారం ఇచ్చి ఉంటే.. తగిన బందోబస్త్ ఏర్పాటు చేసేవాళ్లమని తెలిపారు. "ఒక్క ప్రాణం కూడా పోకూడదని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుండగా, ప్రైవేటు కార్యక్రమాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుని అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం" అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ దుర్ఘటనపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విచారణ అనంతరం, ఈ తొక్కిసలాట ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

**విచారణకు కమిటీ..**

కాశీబుగ్గ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న సీఎం ఆదేశాలతో కలెక్టర్ స్వప్నిల్ ముగ్గురు అధికారులతో కమిటీ వేశారు. టెక్కలి ఆర్డీవో, ఏఎస్పీతో పాటు దేవదాయశాఖ సహాయ కమిషనర్‌తో కమిటీ ఏర్పాటు చేశారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

## సింగరేణికి 'మొంథా' దెబ్బ

### రోజుకు 2.5 లక్షలు తీయాల్సిందే

**టీ మీడియా , నవంబర్ 1 , హైదరాబాద్ :** గత మూడు నెలలుగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం మొంథా తుపాను కారణంగా అనేక చోట్ల జనజీవనం స్తంభించింది. అలాగే వర్షాల ప్రభావం సింగరేణి కార్యకలపాలపైనా పడింది. దీంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర విఘాతం ఏర్పడింది. అక్టోబరు నెలలో వర్షాలు, మొంథా తుపాను ధాటికి ఉత్పత్తికి ఆటంకం కలిగింది. దీని ఫలితంగా కేవలం 55 శాతం ఉత్పత్తి మాత్రమే లభించింది. దీనిలో విశేషమేంటంటే గడిచిన దశాబ్ద కాలంలో ఇంత తక్కువ ఉత్పత్తి లేకపోవడం ఇదే మొదటి సారి. బొగ్గు ఉత్పత్తిని వర్షాలు దెబ్బతీసే ప్రక్రియ గత మూడు నెలలుగా వెంటాడుతూనే ఉంది. ఆగస్టులో కేవలం 81 శాతం మాత్రం బొగ్గు ఉత్పత్తి కాగా, సెప్టెంబరు నెలలో మరింత విపరీతంగా తయారైంది. ఆ నెలలో కేవలం 70 శాతం మాత్రమే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించింది.ఇక అక్టోబరులో వర్షాలతో పాటు తుపాను కారణంగా కేవలం 55 శాతం బొగ్గు ఉత్పత్తి అయింది. రెండు మూడు రోజుల పాటు వివిధ ఏరియాల్లో ఉత్పత్తి పూర్తిగా ఆగిపోయింది.అక్టోబరు 30న (గురువారం) ఉదయానికి అక్టోబరులో 4,06,464 టన్నులకు గానూ, కేవలం 2,23,809 టన్నులు మాత్రమే ఉత్పత్తి చేయగలిగింది. ఈ కారణంగా దీని ప్రభావం ఇతర నెలలపై పడనుంది.ప్రతి నెల జిల్లోలోని మూడు ఏరియాల్లో కనీసం రెండు ఏరియాలైనా వంద శాతం లక్ష్యాన్ని సాధించగా సెప్టెంబరు, అక్టోబరులో మాత్రం ఆ మూడూ వెనుకంజలోనే



ఉండటం విశేషం.సింగరేణి మొత్తం మీద కేవలం బెల్లంపల్లి ఏరియా మాత్రమే నెలవారీ లక్ష్యాన్ని సాధించడం గమనార్హం. బెల్లంపల్లి ప్రాంతంలో 101 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించింది.

**ఎందుకిలా అవుతుంది**

ఎన్ని రకాల కొత్త ప్రణాళికలు వేసినా ప్రకృతి ముందు అవన్నీ నాశనం అవుతున్నాయి. వర్షాల సమస్య అధిగమించేందుకు యాజమాన్యం పలు సూచనలు చేసినా ఫలితం లేకపోయింది.80 శాతం వరకు ఉపరితల గనుల ద్వారానే లభిస్తున్న నేపథ్యంలో వర్షం కోలుకోలేకుండా చేస్తోంది.కోల్?బెంచ్?లను ఎత్తుగా ఏర్పాటు చేసుకోవాలని, రోడ్లను ఎప్పటికప్పుడు డోజర్లతో శుభ్రం చేయించాలన్న యాజమాన్యం ప్రయత్నాలకు వర్షాలు ఆటంకం కలిగిస్తున్నాయి. ఈ వార్షిక సంవత్సరం ముగింపునకు ఐదు నెలలు మాత్రమే మిగిలి ఉండడంతో దీని ప్రభావం తర్వాత వచ్చే వార్షిక లక్ష్యాన్ని దెబ్బతీయనుంది.వచ్చే ఐదు నెలల్లో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలంటే టార్గెట్? రోజుకు 2.5 లక్షల బొగ్గును ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది.

**ఏరియాల వారీగా సాధించింది ఇలా :** కొత్తగూడెం - 83 శాతం,ఇల్లెందు - 35 శాతం,మణుగూరు - 73 శాతం, బెల్లంపల్లి - 101 శాతం,మందమర్రి- 65 శాతం,శ్రీరాంపూర్? - 61 శాతం, అడ్రియాల - 8 శాతం, రామగుండం 1 - 91 శాతం,రామగుండం 2 - 80 శాతం, భూపాలపల్లి - 55 శాతం,మొత్తం - 55 శాతం,



### పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా

## కేరళ రికార్డు

3లో..

# రాష్ట్రానికి తలమానికంగా అర్బన్ ఎకో పార్క్

- మంత్రి కొండా సురేఖ

**టీ మీడియా, నవంబర్ 1, మెదక్ జిల్లా ప్రతినిధి:**

నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, పార్కు కాటేజీలను శనివారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు. ఇది యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని చెప్పారు.పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు.పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫెసిలిటీలు, పచ్చదనం లాంటివి అన్ని సందర్శకులను ఆకట్టుకుంటాయనీతెలిపారు. కుటుంబ సభ్యులతో సహా పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది రూపుదిద్దుకుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం లోని సుజలం,సుఫలం, మలయజ సీతలాం పదాలలో లోని ఏదీ ఒకటి అమలవుతలేదని అన్నారు. ఎకో పార్కు చెరువు డంపింగ్ యార్డ్ కావద్దన్నారు.గ్రామాలు పిలుస్తున్నాయా అనే నినాదం రావాలన్నారు.ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్యం తగ్గించాలని,పార్కు నిర్వాహకులకు సూచించారు.స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం అన్నారు. పార్క్ వల్ల నర్సాపూర్ కు మరింత గుర్తింపు వస్తుందన్నారు . సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి, ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కు దోహదపడుతుందన్నారు. నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి,నియోజక వర్గ అభివృద్ధి కి సహకరించని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు, విద్యార్థినిలు నిర్భయంగా సంప్రదించండి

**టీ మీడియా ,నవంబర్ 1,రాజన్న సిరిసిల్ల:**

విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో, మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. గడిచిన 10 నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 35 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియొక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కెన ల్కెంగిక వేధింపులకు గురౌవుతున్న ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థునులు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కెర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.



# ఆరు గ్యారెంటీలా పేరుతో మోసం

- మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**టీ మీడియా ,నవంబర్ 1 , మెదక్ :**

ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాజీ ఉపాసభాపతి ఎం. పద్మ దేవేందర్రెడ్డివిమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పార్టీ ప్రజా ప్రతినిధులు, శ్రేణులతో కలిసి ప్రత్యేక వ్యూహాలతో ప్రచార పర్వాన్ని సాగిస్తున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ.. ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తూ ముందుకు వెళ్తున్నారు. శనివారం ఎర్రగడ్డ డివిజన్‌లోని సుల్తాన్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ఐరన్ షాపులో మహిళలతో మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో తమకు ఉపాధి కల్పించి రజకులకు ఐరన్ షాపులకు ఫ్రీ కరెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మళ్ళీ ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. తమ షాపులకు ఫ్రీ కరెంటు కట్ చేసి బిల్లు కొడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.అనంతరం పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో చేసిన మోసాలను ప్రజలకు గుర్తు చేస్తూ 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ పాలన గురించి తెలియజేసారు. రెండేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, గాలికి వదిలేసిన హామీలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అంది సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు కష్టాలు నెలకొల్పిందని గుర్తు చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారు, పెన్షన్ పెంచుతామని మోసం చేశారనీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పొట్ట కొట్టిందని రజక సోదరులకు కేసీఆర్ ప్రభుత్వం ప్రతి ఐరన్ షాప్‌కు కరెంటు ఫ్రీగా ఇచ్చామని గుర్తు చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ మాగంటి సునీత గోపీనాథ్‌ను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ ప్రచారంలో స్థానిక నాయకులతో పటు మెదక్ నాయకులు అహ్మద్, లింగా రెడ్డి, జుబేర్ అహ్మద్, కుమార్ యాదవ్, రాజ్ కుమార్, నరేష్, రంజిత్, లడ్డు తదితరులు ఉన్నారు.



# హైడ్రా కూల్చినా ఆగని కబ్జాలు

- పరికి చెరువు పరిరక్షణ కమిటీ

**టీ మీడియా, నవంబర్ 1,మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ మండలంలోని జగతగిరిగుట్ట, ఎల్లమ్మ బండ, కూకట్పల్లి లోని ఆల్విన్ కాలనీ లో విస్తరించి ఉన్న పరికించి చెరువు ను రక్షించాలని కోరుతూ గత కొద్దీ సంవత్సరాలనుండి నుండి చెరువు పరిరక్షణ కమిటీ పేరుతో ఉద్యమిస్తుంటే హైడ్రా లో వినతిపత్రం సమర్పించటం వల్ల గత ఫిబ్రవరి నెలలో హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చడం జరిగింది, కానీ నేడు మళ్ళీ కూల్చిన చోట నిర్మాణాలు జరగడమే కాకుండా మరింత విస్తరించాయని ఇలాగే కొనసాగితే పరికి చెరువు ఆనవాళు ్ళ లేకుండా పోయే ప్రమాదం ఉంది కాబట్టి హైడ్రా మరోసారి ద్రుష్టి పెట్టి అక్రమంగా ఏర్పడ్డ నిర్మాణాలను కూల్చివేసి ఉన్న పరికి చెరువునైన కాపాడాలని నేడు జగత్ గిరి గుట్ట లో పరికి చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు సమావేశామై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైడ్రా ఇతర చెరువులను అభివృద్ధి చేసినట్టు పరికి చెరువు ను అభివృద్ధి చెయ్యాలి. సరిహద్దులను నిర్ణయించి హద్దులను ఏర్పాటు చెయ్యాలి. అక్రమంగా కబ్జా చేస్తూ స్థలాన్ని అమ్ముతున్న కబ్జాదారుడి పై పిడి యాక్ట్ అమలు చెయ్యాలి.ఈ విషయం పై స్పందన రాకపోతే మరోసారి హైడ్రా కు వినతిపత్రం ఇవ్వడమే కాకుండా ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టుతామణి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పరికి చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఉమా మహేష్,సభ్యులు సాయి పంతులు, పవన్, ప్రవీణ్, బాబు, సహాదేవ్ రెడ్డి లు పాల్గొన్నారు.





# మంత్రి అడ్లూరి సహాయ సహకారాలతో హైమస్ లైట్ల ఏర్పాటు

**టీ మీడియా,నవంబర్1 ,ఎండపల్లి:**

మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి గుడికి సాంఘిక సంక్షేమ మంత్రి సహాయ సహకారాలతో 2,లక్ష లవ్యయంతో హైమస్ లైట్స్ ఏర్పాటు చేశారు.ఆలయం వద్ద లైట్స్ ఏర్పాటు చెయడం పట్ల పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.లైట్స్ ఏర్పాటు చేయడం పట్ల సహాయ సహకారం అందించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస రావు,మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ బషీర్ లకు ఎండపల్లి మార్కండేయ ఆలయకమిటీ, పద్మశాలిసంఘం అధ్యక్షులు ఆడెపుమల్లేశం, ఉపాధ్యక్షుడుమంచి కట్లమల్లయ్యా, ప్రధాన కార్యదర్శి గుర్రంశంకరయ్య, సంఘసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

**టి మీడియా, నవంబరు 1,వనపర్తి :**

వివాహేతర సంబంధం మోజులో కట్టుకున్న భర్తను ప్రియుడితో కలిసి కడతేర్చింది. ఈ సంఘటన వనపర్తి జిల్లాకేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్ లో నివాసం ఉంటున్న కురుమూర్తి జిల్లా కేంద్రం లోని ఓ మాల్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు. తన సోదరుడు మూడు రోజులుగా కనిపించడం లేదని చెన్నమ్మ అక్టోబర్ 28న పోలీసులకు పిర్యాదు చేశారు.వనపర్తి పట్టణ రెండో ఎస్ఐ. శశిధర్ కేసును నమోదు చేశారు. విశ్వనీయ సమాచారం మేరకు కురుమూర్తి భార్య నాగమణి మెట్టుపల్లికి చెందిన నందిమల్ల శ్రీకాంత్ తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ క్రమంలో తన వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని ఇద్దరు కుట్రపన్ని కురుమూర్తిని హత్య చేశారు. అనంతరం సెల్ఫ్ డ్రైవింగ్ పేరిట వనపర్తిలో కారు అద్దెకు తీసుకొని శ్రీశైలం వెళ్లి డ్యాంలో కురుమూర్తి మృతు దేహం పడేశారు. కురుమూర్తి సోదరి చెన్నమ్మ పట్టణ పోలీసులకు పిర్యాదు చేయడంతో నాగమణి, శ్రీకాంత్ ను అదుపులోకి తీసుకొని విచారించగా హత్య ఉదంత%శీ% బయటపడింది. కురుమూర్తి మృతదేహం కోసం నిందితులిద్దరిని శ్రీశైలం డ్యాం వద్దకు తీసుకెళ్లి పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది.



# కోతుల దాడిలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన కమిషనర్

**టి మీడియా, నవంబరు 1,సుల్తానాబాద్ :**

సుల్తానాబాద్ పట్టణంలోని జవహర్ నగర్ లో కోతుల దాడిలో గాయపడిన మల్లేశంను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ శనివారం పరామర్శించారు. శుక్రవారం కోతులు ఒకేసారి మూకుమ్మడిగా స్థానికంగా పాల వ్యాపారం నిర్వహిస్తున్న ఎల్లె మల్లేశంపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే, వానరాలు ఒకేసారి మీదకు రావడంతో వాటిని తరిమేందుకు ప్రయత్నించగా మూకుమ్మడిగా దాడి చేయడంతో కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి .కమిషనర్ మల్లేశంను పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కోతులను తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. మున్సిపల్ లో శాశ్వతంగా కోతులను తరలించేందుకు ప్రత్యేకంగా వాటిని అదుపులోకి తీసుకునే బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే వానరాల బెడద లేకుండా కృషి చేస్తామని తెలిపారు.



# ఒత్తిడి నియంత్రణతోనే లక్ష్యం సాధ్యం

**టీ మీడియా ,నవంబర్ 1,ఎల్లారెడ్డిపేట :**

విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకోవాలని, మానసిక ఉల్లాసం కోసం ధ్యానం వ్యాయామం చేయాలని, విద్యార్థులు ప్రశాంతంగా ఉండాలని, బ్రహ్మకుమారి సమాజం వక్త డా.సచిన్ పరాగ్, డా.ఉమా రాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బ్రహ్మకుమారి సమాజం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఒత్తిడి నియంత్రణ అంశంపై విద్యార్థులకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో చదివి భవిష్యత్తును బాగుండేటట్లు నిర్మించుకోవాలన్నారు.అందుకోసం యోగ, వ్యాయామం ఒత్తిడిని తగ్గించుకునే మంచి సాధనాలుగా ఉపయోగపడతాయన్నారు. చదువులో మనకేమైనా బలహీనతలు ఉన్న వాటిని ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని బలమైన శక్తిగా మలుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.పద్మావతి, డా.ఉమారాణి, లలిత, శ్రీకాంత్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ గజ్జెల గంగాధర్, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి: సిపిఐ

**టీ మీడియా ,నవంబర్ 1,గోపాలపేట:**

ఇటీవల కురిసిన వర్షాలకు వంట నష్టం తీవ్రంగా జరిగింది. ఈ పంటల్లో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని. సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గోపాల్పేట మండలంలోని నరసింగయపల్లి తాడ్పర్తి పుల్కాపాడు ఏదుట్ల చాకలి పల్లి తదితర గ్రామాల్లో సిపిఐ నాయకులు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ.. నష్టపోయిన పంటలకు ప్రతి ఎకరాకు 50 వేలు ఇవ్వాలన్నారు. జిల్లాలో వేలాది ఎకరాల్లో వరి పంట నేలకు ఒరిగి నీళ్లలో పడ్డాయని, పక్వానికి వచ్చిన ఒడ్లు మొలకెత్తి, పక్వం కాని వడ్లు తాలు పోయి రైతుల నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఎకరానికి రూ. 40 వేల దాకా పెట్టుబడి పెట్టి 6 కాలం పనిచేశారన్నారు.పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం రైతుల ఆశలను చిదిమేసిందన్నారు. రెవెన్యూ వ్యవసాయ అధికారులు గ్రామాలలో పర్యటించి ప్రతి రైతు పంట నష్టాన్ని స్పష్టంగా లెక్కించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్లో ముందుగా నాటిన చేలు కోస్తున్నారని, కొందరు నూర్పిడులు కూడా చేశారని,కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో ధాన్యం ఎక్కడ పోసుకోవాలోఅర్థం కాక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. గోపాల్పేట కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం పోసారని కొనుగోలు ప్రారంభించకపోవడంతో మళ్లీ వర్షానికి తడుస్తుందని ఆందోళన చెందుతున్నారన్నారు.తాడిపర్తిలో కేంద్రం తెరవక రైతులు ఇండ్ల ముందే ధాన్యం పోసుకొని ఆరబెడుతున్నారన్నారు. చాలా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,పోలికే పాడు కేతేపల్లితో పాటు చాలా గ్రామాల్లో కొనుగోలుకు దాన్యం పోసేందుకు స్థలాలు లేవన్నారు.ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలకు శాశ్వత స్థలాలను కేటాయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా గత రబీలో సేకరించిన సన్నధాన్యానికి క్వింటాల్ రూ. 500 బోనస్ చెల్లించలేదని, వెంటనే చెల్లించాలన్నారు. ఆలస్యంతో ప్రభుత్వం బోనస్ ఎగవేస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారన్నారు. ఖరీఫ్లో సేకరించే ధాన్యానికి కనీస మద్దతు డబ్బుతోపాటు, బోనస్ రూ. 500 కూడా కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో బాధితులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గోపాల్పేట మండల కార్యదర్శి మంకలి శాంతన్న రైతులు పాల్గొన్నారు.



# నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్

- జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్..

**టి మీడియా, నవంబరు 1,రాజన్న సిరిసిల్ల :**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ ప్యాట్రన్ ఇన్ చీఫ్ ఆదేశాల మేరకు 15న తెలంగాణలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వాహనాల కేసులు, పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, బ్యాంక్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి మరిన్ని పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బి. పుష్పలత సూచనల మేరకు ఎఫ్ఎసి ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి కమ్ ఛైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, రాజన్న సిరిసిల్ల), 01.11.2025 శనివారం రోజున రాధిక జైస్వాల్, కార్యదర్శి, %ఇూూూ% కె. సృజన %×% వ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కుమారి.జి. మేఘన, %××% వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పోలీసు అధికారులతో ప్రత్యేక లోక్ అదాలత్ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్కువ కేసుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు. జె.శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యుడు భాస్కర్ లు పాల్గొన్నారు.





# నెల చివరి వరకు పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ డి.జానకి

**టి మీడియా, నవంబరు 1,మహబూబ్‌నగర్:**

శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నేటి నుంచి ఈ నెల 30వ తేది వరకు మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ - 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా లేదా ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు పోలీసు విభాగానికి సహకరించవలసిందిగా ఎస్పీ తెలియజేశారు. అనుమతి లేకుండాపై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు.





# వివాహ వేడుకల్లో దుద్దిళ్ల శ్రీనుబాబు

**టి మీడియా, నవంబరు 1,మంథని:**

కమాన్ పూర్, ముత్తారం మండలాల్లో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుఆశీర్వదించారు. కమాన్పూర్ మండలంలో, ముత్తారం మండల కేంద్రాల్లో వివాహాల్లో పాల్గొన్న శ్రీను బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. శ్రీను బాబు వెంట కమాన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, యూత్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినయ్ యాదవ్, రెబల్ రాజ్ కుమార్, నాయకులు బుచ్చం రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం, అన్నదానం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు

**టీ మీడియా, అక్టోబర్ 31, ఆత్మకూర్ :**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహమతుల్లా ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమంలో 62 మంది రక్తదానం చేశారు. అనంతరం స్థానిక సాయిబాబా దేవాలయంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరమేశ్వర్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు సీనియర్ నాయకులు తులసిరాజ్ యాదవ్, గాడి కృష్ణమూర్తి, బంగారు భాస్కర్, నూడుల్స్ రవి, శివ సాయి డిజిటల్స్ రాఘవేంద్ర, గాలి పంపు శ్రీను, బుచ్చన్న, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# రాత్రి భోజనం తర్వాత వాంతులు, కడుపునొప్పి

- 52 మంది విద్యార్థులకు అస్వస్థత

**టీ మీడియా ,నవంబర్ 1 , జోగులాంబ గద్వాల :**



జోగులాంబ గద్వాల జిల్లాలో తీవ్ర విషాదం వెలుగు చూసింది. ఇటిక్యాల మండలం ధర్మవరంలోని బీసీ బాలుర వసతి గృహంలోని రాత్రి భోజనం వికటించి 50 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. రాత్రి భోజనం చేసిన తర్వాత సుమారు 30 మందికిపైగా విద్యార్థులకు వాంతులు చేసుకున్నారు. మరికొందరు విద్యార్థులు కడుపునొప్పితో బాధపడ్డారు.గమనించిన హాస్టల్ సిబ్బంది వెంటనే హాస్టల్ వార్డెన్‌కు సమాచారం ఇచ్చారు.హాస్టల్ వార్డెన్ 108 అంబులెన్స్ సహాయంతో విద్యార్థులను వెంటనే గద్వాల ప్రభుత్వ హాస్పిల్‌లకు తరలించారు. అక్కడ విద్యార్థులను పరీక్షించిన వైద్యులు వెంటనే వారికి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేదని.. అందరూ సురక్షితంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.ప్రభుత్వ హాస్టల్స్‌లో ఇలాంటి ఘటనలు జరగడం ఇదే తొలిసారి కాదు.. గతంలోనూ ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయి. వీటిపై ఉన్నతాధికారులు, ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. హస్టల్ సిబ్బందితో మాత్రం ఎలాంటి మార్పు రావట్లేదు. దీంతో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# భర్త చేతిలో భార్య హత్య

**టీ మీడియా ,నవంబర్ 1,అమీన్ పూర్:**



సంగారెడ్డి, అమీన్ పూర్ మండలం వడక్పల్లి గ్రామంలో భర్త చేతిలో భార్య మృతి చెందింది. మృతురాలు బానోత్ సరోజ భర్త రాజు వయస్సు 46 సంవత్సరాలు వృత్తి కూలి త్రియంబక్పేట్ గండి తండా గ్రామం ఇందల్వాయి మండలం నిజామాబాద్ జిల్లా మృతురాలికి 2005 సంవత్సరంలో భర్త బానోతురాజు తండ్రి చంద్రు వయసు 48 సంవత్సరాలు కులం ఎస్ టి లంబాడా త్రియంబక్పేట్ గండి తండా గ్రామం ఇందల్వాయి మండలం నిజామాబాద్ జిల్లా తో వివాహం జరిగినది. ఒక కూతురు బానోత్ వినోద వయసు 18 సంవత్సరాలు కుమారు బానోత్ వినోద వయసు 18 సంవత్సరాలు ఒక కుమారుడుడు బానోత్ విశాల్ 16 సంవత్సరాల వయసు సంతానం కలరు గత ఆరునెల క్రితం బతుకుదెరువు నిమిత్తం బీరంగూడ కు వచ్చి కూలి పని చేసుకుంటూ ఉండేవారు తేదీ 25-10-2025 నాడు వడకపల్లి గ్రామ శివారులో గల గంగుల రామిరెడ్డి పౌల్ట్రీ పాము నందు పనిచేయుటకు చెరుకూరి ప్రసాద్ అట్టి వ్యవసాయ క్షేత్రంలో తీసుకోని వ్యవసాయం చేయుచున్నారు. 31 నాడు రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరిగి భర్త అయిన భానోత్ రాజు మృతురాలు బానోత్ సరోజతో గొడవపడి కర్రతో కొట్టగా రక్త గాయాలతో చనిపోయినది. గతంలో డిచ్పల్లి పోలీస్ స్టేషన్ భార్యను వేధించిన కేసుల గతంలో జైలుకు వెళ్లి వచ్చినాడ



# 30 సెల్ ఫోన్లు రికవరీ

- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

**టీ మీడియా ,నవంబర్ 1,పాపన్నపేట:**

పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 30 ఫోన్లు రికవరీ కావడం సంతోషకరమని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు. శనివారం పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్టోబర్ మాసంలో రికవరీ ఆయన 30 ఫోన్లను శనివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. రికవరీ అయిన ఫోన్ల విలువ సుమారు రూ.5.05లక్షలు ఉంటుందన్నారు. ఠాణా పరిధిలో ఇప్పటి వరకు 381ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు.సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు తెలిపారు. ఫోన్లు రికవరీ అవడం చాలా సంతోషకరమన్నారు. ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ జార్జ్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, పోలీసు కానిస్టేబుళ్లు నానుసింగ్, బస్వరాజు, హఫీజ్ తదితరులున్నారు.

# హరీష్ రావుని పరామర్శించిన కాటా సునీత రాజేష్ గౌడ్

**టీ మీడియా ,నవంబర్ 1,అమీన్ పూర్:**

పటాన్‌చెరు నియోజకవర్గ అమీన్ పూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాటా సునీత రాజేష్ గౌడ్ హైదరాబాద్‌లోని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు నివాసానికి వెళ్లి ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాజన్న సునీతమ్మ తన్నీరు సత్యనారాయణ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.



# వధువు తండ్రితో పారిపోయిన వరుడి తల్లి

**టీ మీడియా ,నవంబర్ 1 , ఉజ్జయినీ :**



ఒక జంటకు పెళ్లి సంబంధం కుదిరింది. కొన్ని రోజుల్లో నిశ్చితార్థం జరుగనున్నది. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిక్లి గ్రామానికి చెందిన 50 ఏళ్ల రైతు కొన్నేళ్ల కిందట భార్యను కోల్పోయాడు. ఇద్దరు పిల్లలతో కలిసి అతడు నివసిస్తున్నాడు.కాగా, ఉంటాసా గ్రామానికి చెందిన కుటుంబంలోని వ్యక్తితో ఆ రైతు కుమార్తెకు పెళ్లి సంబంధం కుదిరింది. నిశ్చితార్థం కోసం ఇరు కుటుంబాలు ఏర్పాట్లలో బిజీ అయ్యాయి. ఈ సందర్భంగా ఆ రైతు, కాబోయే అల్లుడి తల్లి మధ్య సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో 45 ఏళ్ల మహిళ తన భర్త, మేజర్లు అయిన ఇద్దరు పిల్లలను వదిలి కాబోయే వియ్యంకుడితో కలిసి పారిపోయింది.మరోవైపు ఆ మహిళ అదృశ్యంపై ఆమె కుటుంబం ఆందోళన చెందింది. తల్లి మిస్సింగ్ గురించి ఆమె కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేయగా చిక్లి గ్రామంలోని ఆ రైతు వద్ద ఆ మహిళ ఉన్నట్లు వారం రోజుల తర్వాత గురువారం గుర్తించారు.ఈ విషయం తెలుసుకున్న వరుడి కుటుంబం షాక్ అయ్యింది. ఇంటికి తిరిగి రమ్మని ఆమెను ఒప్పించేందుకు వారు ప్రయత్నించారు. అయితే ఆ రైతుతోనే కలిసి ఉంటానని ఆ మహిళ తెగేసి చెప్పింది. దీంతో ఏం చేయాలో తెలియక ఇరు కుటుంబాల వారు అయోమయంలో పడ్డారు.

# జాతీయ కర్రసాము సదస్సు సెలెక్షన్స్

**టీ మీడియా, నవంబర్ 1,మేడ్చల్:**







కుత్బుల్లాపూర్ మండలం పరిధి, గాజులరామారం డివిజన్ నందు గల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు బూమ్స్ అకాడమీ వారిచే నిర్వహించబడుకున్న జాతీయ కర్రసాము సెలెక్షన్స్ సదస్సు యొక్క ప్రారంభోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి.ఈ వేడుకలకు జాతీయ కర్రసాము యొక్క నిర్వాహకులు మహమ్మద్ రఫీ షేక్ అధ్యక్షత వహించగా టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేశారు.రెండు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగుతుందని, ఇలాంటి సంప్రదాయ క్రీడలను ఆదరించాలని, ఇలాంటి ఆటలే పిల్లల మేధస్సు ను పెంపొందిస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమానికి శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి , బూమ్స్ అకాడమీ నిర్వాహకులు శ్రీ కృష్ణ , కర్రసాము ప్రదర్శించే చిన్నారులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యాలయంలో ఎం పోస్టులు కొరకై దరఖాస్తులు

**టీ మీడియా నవంబర్ 1,మెదక్ జిల్లా ప్రతినిధి:**



జిల్లాలోని కస్తూర్భాగాంధి బాలికల విద్యాలయాలలో ఖాళీలు గల అకౌంటెట్, ఎ.యన్.యమ్. ఉద్యోగల భర్తికొరకై (మహిళ అభ్యర్థులు మాత్రమే) దరఖాస్తులు ఆహ్వానించనైనది అని జిల్లా విద్యాశాఖాధికారి, ఎక్స్ అఫీసియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి సమగ్రశిక్ష మెదక్ జిల్లా డా. డి.రాధకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని సమగ్ర శిక్ష అద్వర్యంలో నడపబడుతున్న కె.జి.బి.వి. విద్యాలయాలలో అకౌంటెట్ (04) ఎ.యన్.యమ్(05) పోస్టులుఖాళీగాకలవు. పోస్టులనుకాంట్రాక్టుపద్దతిలో నియామకంగా వించుటకుగాను అర్హతగల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించనైది తెలిపారు,ఈ పోస్టులకు కావల్సిన విద్యార్హతలు, ఇతర వివరాలకుగాను సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయం మెదక్ జిల్లా యందు సంప్రదించగలరు. దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది.10. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించగలరని తెలిపారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ పై దాడిని నిరసిస్తూ ర్యాలీ

**టీ మీడియా,నవంబర్ 1,ఎండపల్లి:**




సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులో నిర్వహించిన దళితుల ఆత్మగౌరవర్యాలీకీఉమ్మడి వెల్గటూర్, మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి మాదిగనేతృత్వంలో ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

# నూతన ఎస్సైగా సద్దాం హుస్సేన్

**టీ మీడియా ,నవంబర్ 1,అచ్చంపేట:**



అచ్చంపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కే.సద్దాం హుస్సేన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పదరా మండలం నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎస్ఐకి పలువురు పోలీసు సిబ్బంది పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

# పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ రికార్డు

**టీ మీడియా ,నవంబర్ 1 , కేరళ :**



విద్య, అక్షరాస్యతలో దూసుకెళ్తున్న కేరళ మరో అద్భుతం సృష్టించింది. దేశంలోనే అతిదారిద్ర్యాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఈ మేరకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. కేరళ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన ప్రత్యేక సెషన్?లో విజయన్ ఈ విషయాన్ని వెల్లడించారు.

**ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి నిర్ణయం పేదరిక నిర్మూలనపైనే**

2021లో ఎల్డీఎఫ్ సర్కార్ అధికారంలోకి వచ్చి, కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో పేదరిక నిర్మూలన కూడా ఒకటని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన హామీలను నెరవేర్చడానికి ఇది నాంది అని వెల్లడించారు.

**విపక్షాలపై ఫైర్**

అలాగే కేరళలో అత్యంత పేదరికం నిర్మూలన గురించి విపక్ష నేత వీడీ సతీశన్ చేసిన వ్యాఖ్యలను కేరళ సీఎం విజయన్ తోసిపుచ్చారు. విపక్ష నేత వ్యాఖ్యలు అప్రస్తుతమన్నారు. అతిదారిద్ర్యం నిర్మూలనపై ఇంతకుముందే ప్రకటించామని, ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. ఇది చారిత్రక ప్రకటన అని, ప్రపంచానికి తెలియజేసేందుకు అసెంబ్లీలో ప్రకటిస్తున్నామని చెప్పారు. విపక్ష నేత దీన్ని మోసం అంటున్నారని మండిపడ్డారు.

**వారు చరిత్రలో దోషులుగా మిగిలిపోతారు**

అలాగే అత్యంత పేదరికం నిర్మూలన గురించి విపక్షాలు చేసిన విమర్శలపై మంత్రి ఎంబీ రాజేశ్ మండిపడ్డారు. రాష్ట్రం చరిత్రాత్మక విజయం సాధించినా కేరళ పైరవీ రోజున ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించాయని విమర్శించారు. చైనా తర్వాత, తీవ్ర పేదరికాన్ని నిర్మూలించడంలో ప్రపంచంలో కేరళ రెండో స్థానంలో నిలిచిందన్నారు. "కేరళ పైరవీ రోజున రాష్ట్రం సాధించిన చరిత్రాత్మక విజయాన్ని చూసి గర్వపడానికి బదులుగా, ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించాలని నిర్ణయించుకున్నాయి. చరిత్రలో విపక్ష నేతలు దోషులుగా మిగిలిపోతారు." అని ఎంబీ రాజేశ్ తెలిపారు. 2021లో వరుసగా రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత విజయన్ సర్కార్ తన మొదటి కేబినెట్ సమావేశంలో అత్యంత పేదరికాన్ని నిర్మూలించడానికి ఒక ప్రత్యేక పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. అతిదారిద్ర్యంలో ఉన్న కుటుంబాలను గుర్తించిన తర్వాత, వారి కోసం సూక్ష్మ ప్రణాళికలను సిద్ధం చేశాం. ప్రభుత్వం 64,006 కుటుంబాలను తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చింది. అని ఎంబీ రాజేశ్ వెల్లడించారు.

**సీపీఎంపై బీజేపీ విమర్శలు**

అయితే ఈ ప్రకటనలను కేరళ బీజేపీ చీఫ్ రాజీవ్ చంద్రశేఖర్ ఖండించారు. రాష్ట్రంలోని పాలక సీపీఎం ప్రభుత్వం తీవ్ర పేదరికాన్ని తగ్గించినట్లు క్రెడిట్ పొందిందని విమర్శించారు. ఈ ప్రకటన పేదలను ఎగతాళి చేయడమేనన్నారు. "నిజానికి కొన్ని లక్షల మందిని మాత్రమే తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చింది సీపీఎం ప్రభుత్వం. కానీ ప్రజలందర్నీ తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చామని చెప్పడం పేదలను ఎగతాళి చేయడమే. ప్రజలను తప్పుదారి పట్టించడానికి, అబద్ధాలను వ్యాప్తి చేసి రాజకీయ ప్రయోజనం పొందడానికి కేరళ సర్కార్ ప్రయత్నిస్తోంది." అని రాజీవ్ చంద్రశేఖర్ మండిపడ్డారు.

అలాగే ఇటీవలే ప్రపంచ బ్యాంకు డేటాను కూడా రాజీవ్ చంద్రశేఖర్ ఉదహరించారు. పేదరికం నిర్మూలనలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రభావాన్ని హైలైట్ చేశారు. గత పదేళ్లలో ప్రధాని మోదీ విధానాల వల్ల భారీ సంఖ్యలో ప్రజలు అత్యంత పేదరికం నుంచి బయట పడ్డారని 2025 ఏప్రిల్?లో ప్రపంచ బ్యాంకు ఓ నివేదికను విడుదల చేసింది. ఇది ప్రపంచ బ్యాంకు కనుగొన్న వాస్తవం. ప్రధాని దృష్టి సారించిన విధానాలు, పథకాల కారణంగా ఇది జరిగింది. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలు పేదలకు బాగా సాయపడ్డాయి. అని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు.

# డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి శిక్షలు

- పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్..

**టీ మీడియా ,నవంబర్ 1,రాజన్న సిరిసిల్ల :**



వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 71 మంది మందుబాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 14 మంది మందుబాబులకు జైలు శిక్షలు, జరిమానాలు, 57 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ప్రకటనలో తెలిపారు.

**జైలు శిక్ష, జారీ పడిన వారి వివరాలు**

1.10 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు జరిమానా. 2.ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, 2500 రూపాయల జరిమానా 3. ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల జరిమానా.. 4.49 మందికి ఒక్కొక్కరికి 1500 రూపాయల జరిమానా. 5.08 మందికి ఒక్కొక్కరికి 2500 రూపాయల జరిమానా. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.. ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**టీ మీడియా ,నవంబర్ 1,రాజన్న సిరిసిల్ల:**



తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇటీవల తుఫాన్ తో జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు రూపొందించడంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల తుఫాన్ కారణంగా పాక్షికంగా, పూర్తిగా నష్టపోయిన ఇండ్ల వివరాలను రెవెన్యూ అధికారులు, పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు, రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు నష్టంపై ఆర్అండ్ బీ, పీఆర్ అధికారులు, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ హాస్టళ్ల, ప్రభుత్వ శాఖల భవనాల్లో లీకేజీలపై డీఈఓ, డీడబ్ల్యూఓ, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల లీకేజీలు, మరమ్మత్తుపై నీటి పారుదల శాఖ అధికారులు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్లలో నష్టం అంచనాలు సెస్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి నివేదికను మంగళవారంలోగా అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఈఈ ఆర్అండ్ బీ నరసింహాచారి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, సెస్ ఎండీ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పట్ల అవగాహనతో ఉండాలి

**టీ మీడియా ,నవంబర్ 1,నాగర్‌కర్నూల్:**



క్షయ వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఇంచార్జి వైద్యాధికారి కె.రవికుమార్ అన్నారు. శనివారం ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెద్దముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వనపట్ల గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. క్షయ అనుమానితులను గుర్తించి, పరీక్షించి, సరైన చికిత్స అందించడం ద్వారా మాత్రమే టీబీని అంతం చేయగలమన్నారు. గ్రామ స్థాయిలో శిబిరాలు నిర్వహించినప్పుడు అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక బృందాలు, ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు చురుకుగా పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. వనపట్ల, చందుబట్ల గ్రామాల్లో ఈ శిబిరాలు నిర్వహించగా వనపట్లలో 107 మందికి ఎక్స్‌రే పరీక్షలు చేశారు.


# అందుబాటులోకి జాతీయ రహదారి సేవలు

- చీఫ్ ఇంజనీర్ కృష్ణ ప్రసాద్

**టీ మీడియా ,నవంబర్ 1,అచ్చంపేట:**



ఇటీవల కురిసిన వర్షాలతో డిండి సమీపంలోని హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారి 765 భారీగా కోతకు గురైన విషయం తెలిసిందే. దీంతో అచ్చంపేట, శ్రీశైలం వెళ్లే వాహనాలను కొండారెడ్డిపల్లి, హాజీపూర్, ఉప్పునుంతల మీదుగా దారి మళ్లిస్తున్నారు. జాతీయ రహదారిపై వెళ్లి వాహనాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మరమ్మతు చర్యలను చేపట్టాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సంబంధిత అధికారులను కోరారు. దీంతో శుక్రవారం కేంద్ర జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ చీఫ్ ఇంజనీర్ కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రహదారిని పరిశీలించారు.కోతకు గురైన జాతీయ రహదారి పనులను ఇప్పటికే ప్రారంభించామని.. శనివారంలోగా పనులు పూర్తి చేస్తామని చెప్పారు. పోలీసులు, సేఫ్టీ అధికారులతో మాట్లాడిన తర్వాత జాతీయ రహదారిపై తిరిగి వాహన రాకపోకలకు అనుమతిస్తామని చెప్పారు. ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు మాత్రమే చేపడుతున్నామని.. నష్ట నివారణ అంచనా వేసి శాశ్వత పనులు చేపడతామని చెప్పారు. శాశ్వత పనులు చేపట్టేందుకు కొంత సమయం పడుతుందని తెలిపారు. అంతకుముందు ఆయన కోతకు గురైన రహదారిని పరిశీలించారు. ఒక్కసారిగా నీటి ప్రవాహం ఉధృతంగా రావడంతోనే రహదారి ధ్వంసం అయినట్లు అధికారులు ఆయనకు తెలిపారు.



# ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

**టీ మీడియా ,నవంబర్ 1,మనోహరాబాద్:**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. ఈ శిబిరంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు మాజీ సర్పంచ్ చిట్కుల మైపాల్ రెడ్డి స్వయంగా రక్తాన్ని అందించారు. అనంతరం తూప్రాన్ మున్సిపల్ లోని రావెల్లిలో అనివార్య కారణాల వల్ల చనిపోయిన వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. మాజీ ఎంపీపీ గడ్డి వెంకటేష్ యాదవ్, ఫ్యాక్స్ డైరెక్టర్ జావేద్ పాషా, వడ్డే అశోక్, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.



# ఏడుపాయల్లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**టీ మీడియా ,నవంబర్ 1,పాపన్నపేట:**

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుకలు పాపన్నపేట మండలంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏడుపాయల్లో పార్టీ శ్రేణులు రోహిత్ పేరున వనదుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పాపన్నపేట మండల కేంద్రంలో సైతం పార్టీ శ్రేణులు కేక్ కట్ చేశారు.

# ఆధ్యాత్మిక కేంద్రంలో... విషాదం









## -ఘటనపై మోదీ , చంద్రబాబు దిగ్భ్రాంతి

**టీ మీడియా ,నవంబర్ 1 , శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో విషాదం చోటు చేసుకుంది. వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఘటనలో 9 మంది భక్తులు చనిపోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. వారిని కాశీబుగ్గలోని ఆస్పత్రికి తరలించారు.

ముగ్గురి పరిస్థితి విషమం

కాశీబుగ్గ చిన తిరుపతిగా పేరొందిన విజయ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరగడంతో ఏడుగురు భక్తులు చనిపోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందారు. తొక్కిసలాటలో 13 మందికి గాయాలు కాగా వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. పలాస ఆస్పత్రిలో ఉన్నవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇవాళ ఆలయానికి 15 వేల మంది భక్తులు వచ్చారని అధికారులు తెలిపారు.ప్రతి వారం 1500 నుంచి 2 వేల మంది భక్తులు దర్శనం కోసం వస్తారని హోంమంత్రి అనిత తెలిపారు. ఆలయం మొదటి అంతస్తులో ఉంటుందని అన్నారు. 20 మెట్లు ఎక్కి పైకి వెళ్లే క్రమంలో రెయిలింగ్ ఊడిపడిందని చెప్పారు. రెయిలింగ్ ఊడిపడటంతో ఒకరిపై ఒకరు పడి తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాటలో భక్తులు మృతిచెందడం బాధాకరమని అనిత అన్నారు. తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామన్నారు. గాయపడినవారికి ప్రాణాపాయం లేదని తెలుస్తోందని హోంమంత్రి తెలిపారు. ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండాను కలెక్టర్, ఎస్పీ పిలిపించారు. ఆలయంలో హరిముకుంద్‌పండా నుంచి వివరాలు సేకరించారు.

**మృతి చెందిన భక్తుల వివరాలు**

మృతులు టెక్కలి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన ఏదూరి చిన్నమ్మి (50), టెక్కలి మండలం పిక్కసారి గ్రామానికి చెందిన రాపాక విజయ (48), వజ్రపుకొత్తూరు మండలం దుక్కవానిపేటకు చెందిన ఎం.నీలమ్మ (60), మందస మండలం బెల్లుపటియాకు చెందిన డి.రాజేశ్వరి (60), నందిగామ మండలం శివరామపురానికి చెందిన సి.యశోదమ్మ (56), మందస మండలం గుడిభద్రకు చెందిన రూప, కాశీబుగ్గ రోటరీనగర్‌కు చెందిన డొక్కడ అమ్ములు (55), మందసకు చెందిన బోర బృందావతి (60), సోంపేట మండలం బెంకిలి గ్రామానికి చెందిన లోళ్ల నిఖిల్ (12)గా గుర్తించారు.

క్షతగాత్రుల వివరాలు: బి.కళ, డి.కాంతమ్మ, సి.కాంతమ్మ, పి.నాగమ్మ, డి.భారతి, పి.సూరమ్మ, పి.గౌరి, ఆర్.రమాలక్ష్మి, జి.చిట్టెమ్మ, ఎస్.వెంకటమ్మ, పి.జయమ్మ, పి.సీతమ్మ, పి.నరసమ్మ, బి.మమత, బి.సరోజినమ్మ గాయపడ్డారు.

**ఘటనపై మోదీ దిగ్భ్రాంతి**

కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని మోదీ తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున పరిహారాన్ని ఈ సందర్భంగా ప్రధాని ప్రకటించారు.

ఈ ఘటనపై సీఎం చంద్రబాబు స్పందించారు. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన కలచివేసిందని, దురదృష్టకర ఘటనలో భక్తుల మరణం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని సూచించారు.తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్? కల్యాణ్? అన్నారు. తొక్కిసలాటలో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యారు. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో జరిగిన విషాదకర ఘటనపై విచారణ చేపడుతామన్నారు.కార్తీక మాసంలో శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతోపాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని పవన్? కల్యాణ్? సూచించారు.

**దిగ్భ్రాంతి గురైన మంత్రి లోకేశ్**

కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై మంత్రి లోకేశ్? తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భక్తులు మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్స అందిస్తోందని హామీ ఇచ్చారు. అదే విధంగా ఈ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీషతో లోకేశ్ మాట్లాడారు.

**హోం మంత్రి అనిత దిగ్భ్రాంతి**

కాశీబుగ్గ ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడిన అనిత ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు. అంతేకాకుండా సహాయచర్యలు ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.

**విచారం వ్యక్తం చేసిన మంత్రులు**

కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై పలువురు మంత్రులు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు ఆలయానికి హుటాహుటిన బయల్దేరారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఘటనాస్థలికి అదనపు పోలీసు బలగాలను తరలించామన్నారు. ఘటనాస్థలిలో సహాయకచర్యలను మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్?లు దగ్గరుండి పర్యవేక్షించారు. కాశీబుగ్గ తొక్కిలాట ఘటనపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్?, టీజీ భరత్?లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**ఆలయ విశేషాలు:**

గత నాలుగేళ్ల క్రితం ఆలయ నిర్మాణాన్ని వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు కొనసాగుతున్నాయి. దాదాపు 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయాన్ని హరిముకుంద్‌పండా నిర్మించారు. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించడం విశేషం. వెంకటేశ్వరస్వామి ఆలయానికి ప్రతి శనివారం భారీగా తరలి వస్తుంటారు.

# ఇంతమంది వస్తారని ఊహించలేదు

## తొక్కిసలాటపై ఆలయ నిర్వాహకుడు



**టీ మీడియా ,నవంబర్ 1, కాశీబుగ్గ :**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండా స్పందించారు. సాధారణంగా ఆలయానికి రెండు వేల మంది వరకు భక్తులు వస్తుంటారని, ఇంత పెద్ద సంఖ్యలో వస్తారని ఊహించలేదని తెలిపారు. "భక్తులకు ప్రసాద వితరణ చేసి పంపిస్తాను. ఇలా జరుగుతుందని ఊహించలేదు. ఇంత మంది వస్తారని తెలియక పోలీసులకు సమాచారం ఇవ్వలేదు" అని అన్నారు. ఆలయంలోనే హరిముకుంద్ పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. అనంతరం బాధితులు చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వెళ్లారు. ప్రస్తుతం ఆలయ పరిసరాలను పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆలయ ఆవరణలోనే హరిముకుంద్‌పండా కూడా ఉన్నారు.

**12 ఎకరాల సొంత భూమిలో ఆలయ నిర్మాణం**

అయితే నాలుగేళ్ల క్రితం హరిముకుంద్ పండా అనే వ్యక్తి 12 ఎకరాల సొంత భూమిలో ఆలయాన్ని నిర్మించారు. సుమారు రూ.20 కోట్లతో ఆలయాన్ని నిర్మించారు. గతేడాది మేలో ఈ దేవస్థానంలో దర్శనాలు ప్రారంభం అయ్యాయి. ప్రతి శనివారం దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఆలయానికి హరిముకుంద్ పండా ధర్మకర్తగా ఉన్నారు. ప్రతి శనివారం భక్తులు భారీగా వస్తున్నా ఈ రోజు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేయలేదని తెలుస్తోంది.శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. నేడు ఏకాదశి రోజున వెంకటేశ్వర స్వామి ఆలయంలో దర్శనానికి వెళ్లిన భక్తుల్లో తొమ్మిది మంది మృతి చెందారు. భారీగా భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగి ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో 8 మంది మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. మరికొంతమంది భక్తులు స్పృహతప్పి పడిపోయారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారిని రిమ్స్‌కు తరలించారు. మిగిలిన స్పృహతప్పి పడిపోయిన వారిని పలాస ఆస్పత్రికి తరలించారు.

**కొనసాగుతున్న సహాయచర్యలు**

విజయ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఏకాదశి సందర్భంగా ఆలయానికి భారీగా భక్తులు వచ్చారు. సరైన నియంత్రణ, క్యూ లైన్ల నిర్వహణ లేకపోవడంతో భారీగా తరలివచ్చిన భక్తులు ఆలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. లోపలికి వెళ్లే దారి నుంచి కాకుండా బయటికి వచ్చేందుకు ఉన్న దారిలో భక్తులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది భక్తులు చనిపోయారు. ఈ క్రమంలో ఇనుప రెయిలింగ్?ను పట్టుకుని వెళ్లే ప్రయత్నం చేశారు. అయితే రెయిలింగ్ ఊడిపడటంతో భక్తులు కిందికి పడిపోయినట్లు తెలుస్తోంది. అలా తొక్కిసలాట జరిగి ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి.

కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు 50 వేల చొప్పున పరిహారంప్రకటించారు.తొక్కిసలాట ఘటనపై హోంమంత్రి అనిత జిల్లా ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు.

**ఆ ఆలయంతో దేవాదాయశాఖకు సంబంధం లేదు**

కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంతో దేవాదాయశాఖకు సంబంధం లేదని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇది పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, సొంత నిధులతో ఓ వ్యక్తి ఆలయం నిర్మించారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.



# ప్రజల కోసమే పనిచేశా

## ఎన్నికల వేళ నీతీశ్ వీడియో

టీ మీడియా ,నవంబర్ 1 , ఢిల్లీ బ్యూరో : ఒకప్పుడు బిహారీ అని పిలిపించుకోవడం అవమానకరంగా భావించేవారని, ప్రస్తుతం బిహారీ అనే పదం ఓ గౌరవమని ఆ రాష్ట్ర సీఎం నీతీశ్ కుమార్ అన్నారు. 2005లో బిహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి విభేదాలు లేకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసినట్టు చెప్పారు. బిహార్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీఎం నీతీశ్ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. గతంలో బిహార్‌లో శాంతిభద్రతలు చాలా దారుణంగా ఉండేవని నీతీశ్ చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట వాటిని మెరుగుపరిచినట్లు తెలిపారు. దీంతోపాటు యువతకు విద్య, ఆరోగ్యం, రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా, వ్యవసాయం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెంచామన్నారు.


"గత ప్రభుత్వం మహిళల కోసం ఏం చేయలేదు. కానీ మేము వచ్చాక మహిళల సాధికారత కోసం ఎన్నో పనులు చేశాం. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా వారే సొంతంగా పిల్లలు, కుటుంబాన్ని చూసుకునే స్థితికి తీసుకువచ్చాం. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేశాం. హిందూ, ముస్లిం, ఉన్నతవర్గాలు, బలహీన వర్గాలు, అత్యంత వెనుకబడిన వర్గాలు, దళితులు, మహాదళిత్? ఇలా ప్రతి వర్గాన్ని అభివృద్ధి చేశాం. మేం మొదటి నుంచీ అన్ని వర్గాల అభివృద్ధి కోసం యత్నించాం. నేను నా కుటుంబం కోసం ఏమీ చేయలేదు. బిహార్ అభివృద్ధి కేవలం ఎన్డీయేతోనే సాధ్యం. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుంది. ఎన్డీయేకు మరో అవకాశం ఇవ్వండి. మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఇంకా అభివృద్ధి జరుగుతుంది. దేశంలోని ఉన్నత రాష్ట్రాల సరసన బిహార్ చేరుతుంది.

### కాంగ్రెస్- ఆర్జేడీలపై నీతీశ్ తీవ్ర విమర్శలు

ఈ క్రమంలో కాంగ్రెస్- ఆర్జేడీలపై నీతీశ్ తీవ్ర విమర్శలు చేశారు. ఆ కూటమి అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు ఏమీ చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో మహిళలకు సాధికారత కల్పించి, స్వతంత్రులను చేశామన్నారు. తన రాజకీయ జీవితంలో ప్రజల కోసమే పనిచేశానని, కుటుంబం కోసం ఏమీ చేయలేదని పేర్కొన్నారు. బిహార్ అభివృద్ధి కేవలం ఎన్డీయేతోనే సాధ్యమని నీతీశ్ చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బిహార్ అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. కేంద్రం, రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి ఉండటం వల్లే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బిహార్ అభివృద్ధి ఎన్డీయే అధికారంలో ఉంటేనే అవుతుందన్న ఆయన, తమకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈనెల 6, 11న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని సూచించారు. కాగా, రాష్ట్రంలో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా, ఈనెల 6న తొలి దశలో ఆ తర్వాత 11న రెండో దశలో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్? 14న ఫలితాలు వెలువడనున్నాయి.

# భారత్‌లోనే నిఫా నిరోధక 'యాంటీబాడీస్' తయారీ

## ఆ సంస్థలతో జట్టుకు ఐసీఎంఆర్ రెడీ




**టీ మీడియా ,నవంబర్ 1 , ఢిల్లీ బ్యూరో :** నిఫా వైరస్ ఇన్ఫెక్షన్ చికిత్సకు ఉపయోగించే మోనోక్లోనల్ యాంటీబాడీస్‌ను భారత్‌లోనే తయారుచేసే దిశగా అడుగులు పడుతున్నాయి. రోగుల శరీరంలోని నిఫా వైరస్‌ను నిర్వీర్యం చేసే మోనోక్లోనల్ యాంటీబాడీస్‌ను భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్) ఇప్పటికే అభివృద్ధి చేసింది. వాటితో జంతువులపై ప్రయోగ పరీక్షలనూ విజయవంతంగా పూర్తి చేసింది. ఇప్పుడు వాటిని భారత్‌లో తయారు చేసే ఆసక్తి కలిగిన వాణిజ్య భాగస్వాముల కోసం ఐసీఎంఆర్ అన్వేషిస్తోంది. నిఫా వైరస్ ప్రబలే సీజన్లలో అత్యవసర ప్రాతిపదికన మోనోక్లోనల్ యాంటీబాడీస్‌ను తయారుచేసి అందించగల కంపెనీలతో జట్టు కట్టేందుకు రెడీ అవుతోంది. ఈమేరకు 'ఆసక్తి వ్యక్తీకరణ' డాక్యుమెంట్‌ను ఐసీఎంఆర్ విడుదల చేసింది. మోనోక్లోనల్ యాంటీబాడీస్‌ను భారత్‌లోనే అభివృద్ధి చేసి, తయారు చేయగల అర్హత ఉన్న సంస్థలతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధమని వెల్లడించింది. ఇందుకు ముందుకొచ్చే సంస్థలకు మోనోక్లోనల్ యాంటీబాడీస్ తయారీతో ముడిపడిన అన్ని దశల్లోనూ తమ నిపుణులు సలహాలను, సాంకేతిక సహాయాన్ని అందిస్తారని తెలిపింది.

'ఎం102.4' చాలా ప్రభావవంతం

"మోనోక్లోనల్ యాంటీబాడీస్ అనేవి నిఫా వైరస్‌పై సమర్థంగా పనిచేస్తున్నాయని మేం గుర్తించాం. 'ఎం102.4' అనే పూర్తిస్థాయి మానవ మోనోక్లోనల్ యాంటీబాడీ అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తోందని తేల్చాం. ఇది నిఫా వైరస్‌లోని 'జీ గ్లైకో ప్రొటీన్'పై దాడి చేస్తోంది. దీని పర్యవసానంగా మానవ శరీర కణాల సిగ్నలింగ్ రిసెప్టర్లు 'ఎఫ్రిన్-బీ2/బీ3'లతో నిఫా వైరస్ సమన్వయం చేసుకోవడం సాధ్యపడదు. ఫలితంగా మానవ శరీర కణజాలంలోకి నిఫా వైరస్ చొరబాటు ఆగిపోతుంది. జంతువులపై జరిపిన ప్రయోగ పరీక్షల్లోనూ 'ఎం102.4' మోనోక్లోనల్ యాంటీబాడీస్ చాలా బాగా పనిచేశాయి. ఇప్పటికే భారత్‌లోని కేరళతో పాటు ఆస్ట్రేలియాలోని పలువురు రోగులకు వీటితో చికిత్స అందించారు" అని ఐసీఎంఆర్ తెలిపింది.

దానితోనే మనుషులపైనా ట్రయల్స్

"'ఎం102.4' మోనోక్లోనల్ యాంటీబాడీస్‌తో మనుషులపైనా ట్రయల్స్ జరపబోతున్నాం. ఏ తరహా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తేవాలనే దానిపై చర్చలు జరుగుతున్నాయి. లైసెన్సుల జారీకి ఇంకా చాలా ఏళ్ల సమయం పట్టొచ్చు. నిఫా వైరస్ బారినపడుతున్న వారిలో చాలామంది చనిపోతున్నారు. ప్రత్యేకించి ఆరోగ్య కార్యకర్తలకు ఎక్కువ ముప్పు ఉంది. ప్రస్తుతం మార్కెట్‌లో లైసెన్స్‌డ్ 'నిఫా' నిరోధక వ్యాక్సిన్లు అందుబాటులో లేవు. అందుకే భారత్‌లో నిఫా కట్టడి కోసం మోనోక్లోనల్ యాంటీబాడీస్ స్టాక్‌ను సిద్ధంగా ఉంచాల్సిన అవసరం చాలా ఉంది. నిఫా ఇన్ఫెక్షన్ సోకిన వారికి వీటితో వీలైనంత త్వరగా చికిత్స చేస్తే, ప్రాణగండం తప్పుతుంది. జంతువులపై ట్రయల్స్‌లో ఈవిషయం తేలింది. మోనోక్లోనల్ యాంటీబాడీస్ వల్ల రోగి శరీరంలో వైరల్ లోడ్ తగ్గుతుంది. నిఫా ఇన్ఫెక్షన్ వ్యాప్తి వేగం సైతం తగ్గుముఖం పడుతుంది" అని ఐసీఎంఆర్ పేర్కొంది.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ముమ్మందుకు

2001 సంవత్సరం నుంచి తరచుగా మన దేశంలో నిఫా వైరస్ కేసులు బయటపడుతున్నాయి. ప్రత్యేకించి జంతువులు, పక్షుల నుంచే ఇది మనుషులకు వ్యాపిస్తోందని భారత్‌లో పలుచోట్ల చేసిన అధ్యయనాల్లో గుర్తించారు. భారత్‌లోనే నిఫా నిరోధక యాంటీబాడీస్ తయారైతే, అవి చాలా తక్కువ ధరకే రోగులకు అందుబాటులోకి వస్తాయి. ఎప్పుడు అవసరమైతే అప్పుడు వాటిని ఉత్పత్తి చేయించుకోవచ్చు. సకాలంలో ఎక్కడికైనా పంపిణీ చేయొచ్చు.

ఇక భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్)కి మహారాష్ట్రలోని పుణెలో ఒక పరిశోధనా సంస్థ ఉంది. దాని పేరు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ. ఇందులో ఇప్పుడు నిఫా వైరస్‌పై అడ్వాన్స్ స్టేజీలో పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనా కేంద్రంలో బీఎస్ఎల్-3, బీఎస్ఎల్-4 స్థాయి అత్యాధునిక రీసెర్చ్ ల్యాబ్‌లు ఉన్నాయి. వైరస్‌లు, వివిధ మాలిక్యూల్స్, వ్యాక్సిన్స్‌పై ఇందులో పరిశోధనలు జరుగుతున్నాయి. నిఫా నిరోధక మోనోక్లోనల్ యాంటీబాడీస్‌తో జంతువులపై ఇక్కడ ప్రయోగ పరీక్షలను నిర్వహిస్తున్నారు.

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
T MEDIA టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook